జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం | 17 | మార్చి | 2026 ◆ పేజీలు : 6



## పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు పదవులు తమ వద్దకే వస్తాయి - రాజ్యసభ ఎంపీ రేణుక చౌదరి



**ఖమ్మం : మార్చి 16 ప్రజాజ్యోతి :** కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పనిచేసిన కార్యకర్తలకు, నాయకులకు పదవులు తమ వద్దకే వస్తాయని రాజ్యసభ ఎంపీ, మాజీ కేంద్రమంత్రి గారపాటి రేణుక చౌదరి అన్నారు. వైరా పురపాలక వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ని సోమవారం ఖమ్మం కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా కట్ల రంగారావు, కట్ల సంతోష్ కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్నారని పార్టీ అభివృద్ధి కోసం వారు నిరంతరం కృషి చేశారని తెలిపారు. 10 ఏళ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్

మిగతా 6 లో...



2 లో..

# ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో...

కొరవడిన వైద్య సిబ్బంది, పెరిగిన అవస్థలు

# రోగుల గోస..

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రోగుల పరిస్థితి రోజురోజుకూ దయనీయంగా మారుతోంది. పెరిగిన రోగుల రద్దీకి అనుగుణంగా సౌకర్యాలు లేకపోవడం, సరైన సంఖ్యలో వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో పేద రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



● ఖమ్మం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి



## మంత్రి తుమ్మలతో కొత్తగూడెం జిల్లా కలెక్టర్ భేటీ

- కలెక్టర్ కు మంత్రి తుమ్మలకీలక ఆదేశాలు
- నవమికి భద్రాచలంకు సీఎం రేవంత్ రాక
- సీఎం చేతుల మీదుగా భద్రాద్రి ఆలయ పనులకు శంకుస్థాపన
- భక్తుల సేవలో ప్రభుత్వం నినాదంతో సేవలు
- ఉగాది నాటికి కొత్తగూడెం- భద్రాద్రి ఆధునీకరణ పనులు పూర్తి చేయాలి
- భద్రాచలం జిల్లాలో ఎయిర్పోర్ట్ కు అనుకూల భూమి గుర్తించండి
- కొత్తగూడెం భువనగిరి రహదారిలో భద్రాద్రి పెండింగ్ పనులు పూర్తి చేయాలి
- ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వ సబ్సిడీ
- రైతులకు అవగాహన కల్పించాలి
- భద్రాద్రి అభివృద్ధిపై మంత్రి తుమ్మల

6 లో...

## భవిత కేంద్రం, విద్యా సంస్థల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల నైపుణ్యాలు పెంపొందించేందుకు ఆధునిక పరికరాలు, వసతుల ఏర్పాట్లు
- విద్యార్థులలో ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం పెరిగేలా పకడ్బందీగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అమలు
- 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్ పెంపుపై ప్రతిరోజు గంట సమయం తరగతులు
- కొణిజర్ల మండలంలోని భవిత కేంద్రం, చిన్న




మునగాల లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

2 లో...

## స్త్రీల సాధికారతకు స్వయం ఉపాధి మార్గం

- రాష్ట్ర నాయకులు తుమ్మల యుగంధర్
- ఖమ్మంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ



**కల్లూరు మార్చి 16 ప్రజా జ్యోతి:** స్త్రీలు సాధికారత సాధించి స్వయం ఉపాధితో తమ కాళ్ల మీద తాము నిలబడటం సమాజానికి ఎంతో అవసరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తనయుడు తుమ్మల యుగంధర్ అన్నారు. ఖమ్మం పట్టణంలోని యూపిహెచ్ కాలనీలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ (సిడిఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్లు మరియు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలకు కుట్టు మిషన్లు అందజేసి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల

మిగతా 6 లో...

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన చింతకాని సర్పంచ్ మనోహర్

- ముఖ్యఅతిథిగా హాజరైన గవర్నమెంట్ హాస్పటల్ డాక్టర్ ఆల్తాఫ్



**చింతకాని ప్రజాజ్యోతి** చింతకాని మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును గ్రామ సర్పంచ్ కిలారు మనోహర్ ఏర్పాటు చేశారు. మొదటగా ఉపవాస దీక్ష ముగించుకొని ఇఫ్తార్ విందులో పాల్గొని చింతకాని మండల కేంద్రంల ముస్లిం పెద్దలతో మసీదులో ప్రార్థనలో పాల్గొన్నారు.అనంతరం ఒకరికొకరు ఆ లింగం చేసుకుని రంజాన్ పండుగ యొక్క విశిష్టతను కొనియాడారు.ఈ యొక్క కార్యక్రమంలో చింతకాని మాజీ సాగునీటీ సంఘం అధ్యక్షులు కిలారు జగన్ మోహన్ రావు, చింతకాని బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు షబ్బీర్ ఖాన్ , మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు జానీమియా,ఏడవ వార్డ్ మెంబర్ షేక్ రహితుల్లా, మాతంగి నాగరాజు , జిల్లా కమిటీ సభ్యులు గార్లపాటి రమేష్ దిశ రిపోర్టర్ వెన్నబోయిన సురేందర్, మరియు ముస్లిం పెద్దలు పాల్గొనడం జరిగింది.

## కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- టిఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం శాఖ



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో మరియు యుఆర్ఎస్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మరియు సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కారించాలని టి ఎస్ యూ టి ఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుల భాగంగా సోమవారం ఎరుపాలెం మండలం ఎమ్మార్వో ఉషా శారద కి టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి అనుమోలు కోటేశ్వరరావు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కంచర్ల శ్రీనివాసరావు నంద్రు వెంకటేశ్వరరావు (ఎన్ వి) ఉపాధ్యక్షులు నీలం సైదారావు ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది జరిగింది తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మూడు దశల పోరాటాలలో భాగంగా కేజీబీవీ, యుఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, 29 రోజుల సమ్మె కాలానికి వేతనాన్ని వెంటనే విడుదల చేయాలని, మినిమం టైం స్కేలు వర్తింపజేయాలని, కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులకు చైల్డ్ కేర్ లీవ్ మంజూరు చేస్తూ, నైట్ డ్యూటీలను మినహాయింపు చేసి కేర్ టేకర్లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ విమానం ఇవ్వడం జరిగింది టీఎస్ యుటిఎఫ్ నాయకత్వంలో జరగబోయే జిల్లాస్థాయి మరియు రాష్ట్రస్థాయి పోరాటాలను నిర్వహిస్తుందని సిబ్బంది మరియు ఉద్యోగులు అందరూ తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటంలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల ఎంఆర్సి సిబ్బంది త్రివేణి జ్యోతి సుభాషిని బజారు నాయకులు రామకృష్ణ రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్వో ఉషా శారద మాట్లాడుతూ వెంటనే ఈ మెమోరాన్ని గవర్నమెంట్ కి పంపిస్తారని తెలియజేశారు



## ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో...

# రోగుల గోస..

**కొరవడిన వైద్య సిబ్బంది, పెరిగిన అవస్థలు**

**జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రోగుల పరిస్థితి రోజురోజుకూ దయనీయంగా మారుతోంది. పెరిగిన రోగుల రద్దీకి అనుగుణంగా సౌకర్యాలు లేకపోవడం, సరైన సంఖ్యలో వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో పేద రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.**



- ఖమ్మం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

**క్యూలైన్లలో పడిగాపులు:** ఆసుపత్రి ఓపీ (ఓపి) విభాగం వద్ద రోగుల రద్దీ విపరీతంగా పెరిగింది.ఉదయం నుండే వైద్యం కోసం వస్తున్న వృద్ధులు,మహిళలు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడలేక అల్లాడుతున్నారు.కూర్చోవడానికి సరైన వసతులు లేక నరకం చూస్తున్నారు.

**సిబ్బంది కొరత:** రోగుల సంఖ్యకు తగ్గట్టుగా డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది లేకపోవడం అతిపెద్ద సమస్యగా మారింది. ఫలితంగా ఒక్కో రోగికి వైద్యం అందేసరికి గంటల సమయం వృథా అవుతోంది. అత్యవసర సమయాల్లో సిబ్బంది అందుబాటులో ఉండటం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**ప్రైవేటుకు బాటలు:** ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం అందక,పరీక్షలు చేయడానికి రోజుల సమయం పడుతుండటంతో పేదలు చేసేదేమీ లేక అప్పులు చేసి ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. ఇది పేద కుటుంబాలపై ఆర్థికంగా తీవ్ర భారాన్ని మోపుతోంది.

**సదుపాయాల లోపం:** ఆసుపత్రి ప్రాంగణంలో తాగునీరు,మరుగుదొడ్ల సౌకర్యాలు అస్తవ్యస్తంగా ఉండటంతో రోగులతో సహాయకులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రజా సంఘాల, జిల్లా అధికారులు వెంటనే స్పందించి, ఖాళీగా ఉన్న డాక్టర్లు,సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని, ఆసుపత్రిలో మౌలిక వసతులను మెరుగుపరచాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పేదలకు అందుబాటులో ఉండాల్సిన ప్రభుత్వ వైద్యం, నిర్లక్ష్యం వల్ల దూరమవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## భవిత కేంద్రం, విద్యా సంస్థల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు (దివ్యాంగులైన) అన్ని రకాలుగా శిక్షణ, సహకారం అందించి సాధారణ పిల్లలకు సమానంగా తీర్చిదిద్దడమే భవిత కేంద్రం ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.సోమవారం వైరా నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు.కొణిజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణ గల భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.నూతనంగా మెరుగైన మౌళిక సదుపాయాలతో రూపొందించిన పురోగతి పనులను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. వాల్,పెయింటింగ్ బలహీనమైన పిల్లలకు ఫిజియోథెరపీ, వినికిడి, స్పీచ్ థెరపీ మిషనరీ, కృత్రిమ పరికరాలతో అక్కడ విద్యార్థులకు అందిస్తున్న శిక్షణ, వసతులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు మెరుగుపరచాలని, వివిధ బోధన ఉపకరణాలతో నాణ్యమైన విద్యను అందించి వారి మానసిక అభివృద్ధికి కృషి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం కొణిజర్ల మండలం చిన్న మునగాల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించే ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెండు,మూడవ తరగతి గదులలో విద్యార్థులు ఇంగ్లీషు అక్షరాలు,పదాల ఉచ్చారణను కలెక్టర్ చదివించారు. అదే ప్రాగణంలో ఉన్న ఆంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు, గర్భిణి మహిళలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం, కోడిగుడ్లు అందించాలని సిబ్బందికి సూచించి, రికార్డు పుస్తకాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ భవిత కేంద్రాల్లో ప్రత్యేక విద్యా విధానం ద్వారా దివ్యాంగులైన పిల్లలు మానసికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. చిన్న వయసులోనే ఈ కేంద్రాల్లో చేర్పించడం ద్వారా తల్లిదండ్రుల అవసరం లేకుండా వారి పనులు వారే చేసుకునే స్థాయికి చేరుకుంటారని కలెక్టర్ వివరించారు.జిల్లాలో ప్రభుత్వ అంధుల,బధిరుల పాఠశాల,భవిత కేంద్రాల్లోని దివ్యాంగులైన పిల్లల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్నామని, కావాలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు.ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల నైపుణ్యాలు పెంపొందించేందుకు ఆధునిక యంత్రాలు, వసతులతో వివిధ వైకల్యం కలిగిన శారీరకంగా బలహీనమైన వారికి ఫిజియోథెరపీ, మాటలు రాని వారికి స్పీచ్ థెరపి ఇప్పించడం,వినికిడి సక్రమంగా లేని పిల్లలకు వినికిడి పరికరాలు, ప్రత్యేకమైన బోధన ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.అదే విధంగా నిర్మాణంలో ఉన్న భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసే విధంగా గుత్తేదారులకు సూచనలు ఇవ్వాలని తెలిపారు.శిధిలావస్థ లో ఉన్న అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాల భవనాలను గుర్తించి వాటి స్థానంలో నూతనంగా మంజూరైన భవనాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఏ విషయంలో సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని, పాఠశాల ఆదనపు తరగతి గదులు నిర్మాణాల ఏర్పాటులో జాప్యం చేయకూడదని ఇదివరకే అనుమతులు ఇచ్చిన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు.విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఎంఓ ప్రవీణ్ కుమార్, విద్యా శాఖ ఇఇ బుగ్గయ్య, కొణిజర్ల మండల విద్యాధికారి అబ్రహం, హెడ్ మాస్టర్ నాగమల్లేశ్వర రావు, ఏఈ సురేష్, సర్పంచ్ పూనాటి బాబురావు, ఉపాధ్యాయులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా రెవెన్యూ అధికారిణి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ప్రజల అర్జీలను స్వీకరించారు.తల్లాడ మండలం మల్లారం గ్రామ పంచాయతీ సర్పంచ్ కే. కిరణ్ కుమార్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పక్కనే ఖాళీగా ఉన్న ప్రభుత్వ బీసీ హాస్టల్ భవనంలోకి మార్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,డిఎంహెచ్ఓకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు.రాజ్యాంగ పరిరక్షణ వేదిక నుంచి ఖమ్మం మూడవ టౌన్ ప్రాంతం గాంధీ చౌక్ లో ఉన్న ఈద్గాను మరమ్మత్తులు, గోడ నిర్మాణం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్డిఓకు రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.వైరా మండలం కోష్టాల గ్రామానికి చెందిన వార్డు సభ్యులు వి.సాంబయ్య గ్రామ సర్పంచ్ తన ఇష్టానుసారంగా నర్సరీ మొక్కలను పెంచుతున్నారని గ్రామానికి నష్టం జరుగుతుందని నివారించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వైరా ఎంపిడిఓ,డి.ఎల్.పి.ఓ.కు రాస్తూ విచారించి తగుచర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏఓ కె.శ్రీనివాస రావు,తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ముందస్తుగా ఉగాది రంజాన్ వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**సోమవారం జరిగిన ముందస్తు ఉగాది, రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది.పాఠశాల చైర్పర్సన్ నిష్టాశర్మ కార్యక్రమానికి హాజరై విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.అన్ని మతాల సారం ఒకటే భిన్నత్వంలో ఏకత్వం మన భారతదేశం అని ఉగాది, రంజాన్ పండుగల యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమం అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ఖర్జూర పండ్లు అదేవిధంగా ఉగాది పచ్చడిని అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నరసయ్య, ఆర్ ఐ కామరాజు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరాజు,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

## రేగులగూడెం గ్రామపంచాయతీ వర్కర్లకు ఘన సన్మానం



**కారేపల్లి, మార్చి 16, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని రేగులగూడెం గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లను గ్రామపంచాయతీ పాలకమండలి సోమవారం ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల నివేదికలో భాగంగా రేగుల గూడెంలో గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలో గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లు పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీసం మోతి వీరస్వామి, పంచాయతీ కార్యదర్శి వీసం రవికుమార్, పాలక మండలి సభ్యులు నాయకులు కలిసి మల్టీపర్పస్ వర్కర్లగు ఈసం బ్రహ్మం, ఈసం అర్జున్ రావు,ఈసాల కృష్ణయ్యలను సాలవాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలు మర్చిపోలేము వారు ప్రతినిత్యం గ్రామంలో పరిశుభ్రత కొరకు పాటుపడుతున్నారని, వారి వలన ఎలాంటి అంటువ్యాధులు ప్రబలకుండా మనమందరం జీవిస్తున్నాము, అందుకు వారి సేవలు ఎప్పటికీ మర్చిపోలేము అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవుల సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అడ్డగూడ ఐలయ్య, గ్రామపంచాయతీ పాలక మండలి సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాలక మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామంలోని పలు సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేసారు.

## మొట్లగూడెం హాస్పిటల్ కు వాటర్ ప్యూరిఫైర్ వితరణ

**కారేపల్లి, మార్చి 16, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని మొట్లగూడెం గ్రామపంచాయతీలో గల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కు మండుతున్న ఎండల్లో వచ్చినవారి దాహాన్ని తీర్చేందుకు, కీర్తిశేషులు గడిపర్తి శ్రీనివాస్ రావు జ్ఞాపకార్థం గా ఆయన కుటుంబ సభ్యులగు గడిపర్తి రమ , గడిపర్తి వెంకటేశ్వర్లు, చింతనిప్పు రాంబాబు , సర్పంచ్ పొడుగు పెంటయ్య ఆధ్వర్యంలో వాటర్ ప్యూరిఫైర్ వితరణ చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ఎండల తీవ్రత దృష్ట్యా సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో వాటర్ ప్యూరిఫైర్ పంపిణీ చేయడం జరిగింది.ప్రజల దాహం తీర్చడంలో మేము ఎప్పుడూ ముందుంటాం. ఇది కేవలం మంచి నీటి పంపిణీ కాదు, ప్రజల పట్ల మాకున్న ప్రేమ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిపిఎఫ్ అరుణ , గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ ,మొట్లగూడెం హాస్పిటల్ సిబ్బంది గణేష్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



## ఆశాల శ్రమకు తగిన ప్రతిఫలం దక్కాలి

- అసెంబ్లీ లో ఆశాల సమస్యలపై చర్చించాలి - సీఐటీయూ



**కారేపల్లి, మార్చి 16 ప్రజా జ్యోతి :** గ్రామీణ ప్రాంతాలలో వైద్యసేవలందించి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టిస్తున్న ఆశాల పట్ల పాలకుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ సోమవారం సింగరేణి మండల కేంద్రంలోని పీహెచ్ సీ ఎదుట నిరసన తెలిపారు. ఆశాలకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, ఆశాల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా సీఐటీయు సింగరేణి మండల కన్వీనర్ కే.నరేంద్ర, హెల్త్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు ఎల్లబోయిన రాధ లు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ చట్టం చేయాలని, ఇన్సూరెన్స్, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆశా వర్కర్ల సమస్యలను అధికారం చేపట్టిన వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి హామీని అమలుకు ఎలాంటి చర్యలు చేపట్టటం లేదన్నారు. ఆశాల సమస్యలపై ఈనెల మంగళవారం కలెక్టరేట్ వద్ద ధర్నా, 26వ తేదిన చలో హైదరాబాద్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆశాల సమస్యలపై మండల వైద్యాధికారి డాక్టర్ బి .సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు వాంకుడోత్ కమల, ఎన్.పద్మ, కళ్యాణి, సరస్వతి, చంద్రమ్మ, నాగలక్ష్మి, దేవకరుణ, వీ. నాగమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కలెక్షన్ మెన్స్ వేర్ కిడ్స్ వేర్ షోరూం ప్రారంభం



**కల్లూరు మార్చి 16 ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపల్ పరిధిలో మెయిన్ రోడ్ లోని చుంద్రుపట్ల క్రాస్ రోడ్ సమీపంలో స్మార్ట్ కలెక్షన్ బెన్స్వేర్ కిడ్స్ వేర్ షో రూమ్ ప్రార ంభించ బ డింది. మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ నూతన షోరూమ్ ను ప్రారంభించి, స్మార్ట్ కలెక్షన్ మెన్స్ వేర్ కిడ్స్ వేర్ షోరూమ్ అధినేత గుగులోతు మురళిని అభినందించారు. స్మార్ట్ కలెక్షన్ మెన్స్ వేర్ కిడ్స్ వేర్ షోరూమ్ దిన దిన అభివృద్ధి చెంది మరెన్నో బ్రాంచ్ లు ఏర్పాటు చేయాలని మురళికి చైర్మన్ మోహన్ నాయక్ అభిలాషించారు. అనంతరం షోరూమ్ యజమాని మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నోటి కృష్ణారెడ్డి బొప్పాన శ్రీనాథ్, గుగులోతు గోపాలరావు, వస్త్రం, బాల నాయక్, భూక్య కృష్ణ, అజ్మీర సురేష్, ప్రముఖ వ్యాపార దుకాణదారులు పాల్గొన్నారు.

## కందుల సీతమ్మ చిత్రపటం వద్ద ఘన నివాళులర్పించిన పొలంపల్లి సర్పంచ్



**కారేపల్లి, మార్చి 16, ప్రజా జ్యోతి:** కేంద్ర మాజీ మంత్రి రాజ్యసభ సభ్యులు శ్రీమతి గారపాటి రేణుక చౌదరి పిఏ కందుల పుల్లయ్య మాతృమూర్తి కందుల సీతమ్మ దశదినకర్మలు సోమవారం ముదిగొండ మండలం వెంకటాపురంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల పరిధిలోని పోల్లంపల్లి సర్పంచ్ ధరావత్ హేమలత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారిచంద్ర ప్రకాష్, మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పాటి నరసయ్య, పులి వీరన్న తదితరులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## ఆవు ప్రాణాలు కాపాడిన 1962

- వేంసూర్ మండలం రాజుగూడెం లో ఆవు ప్రాణం కాపాడిన సిబ్బంది



**వేంసూర్ మార్చి 16 ప్రజాజ్యోతి** వేంసూరు మండలం రాజుగూడెం గ్రామంలో రైతు కొప్పుల.బాబురావు ఆవుకి ప్రాణాపాయస్థితి వచ్చింది – సకాలంలో ఆదుకున్న సత్తుపల్లి 1962 పశు సంచార వాహన సిబ్బంది. వారం రోజుల క్రితం బాబు రావు ఆవు కొమ్ముకి గాయం అయింది. ఆ గాయం వల్ల కొమ్ము కుళ్ళిపోయి ఆవు ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లిపోయింది. సమాచారం అందుకున్న సత్తుపల్లి 1962 పశు సంచార వాహన సిబ్బంది డాక్టర్ దామల.జెస్సి పేరావిట్ మల్లెల్ల.జగదీష్ సహాయకుడు( హెల్పర్ ) షేక్. సుభాని కెప్టెన్ V. M కవి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. రాజు గూడెం లో రైతు ఇంటి వద్ద అక్కడికక్కడే ఆవుకి వైద్య పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్స నిర్వహించి కొమ్మును తొలగించారు, ఆవుని ప్రాణాపాయ స్థితిలో నుంచి కాపాడారు సిబ్బందిని రైతు బాబు రావు ఖమ్మం జిల్లా 1962 పశుసంచార వాహనాల మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్ మూడు జిల్లాలను కంటికి రెప్పలా కాపాడుతు పర్యవేక్షణ చేస్తున్న ప్రోగ్రాం మేనేజర్ షేక్ నజీరుద్దీన్ అభినందించారు.

# నిరుపేదలకు లబ్ది కాంగ్రెస్ తోనే సాధ్యం : డాక్టర్ మట్టా





**సత్తుపల్లి మార్చి16(ప్రజా జ్యోతి)** నిరుపేదలు అభివృద్ధి చెందేది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని,రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. సోమవారం 3వ వార్డులో ఇటీవల మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి అవ్వడంతో, ఆయన ప్రారంభించారు. అదేవిధంగా డిసిసిబి చైర్మన్ చల్లగుండ్ల కృష్ణయ్య కంటి ఆసుపత్రి చేపించుకోగా, ఆయన వారి స్వగృహానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు.

ఆ సమీపంలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించినారు. విద్యార్థులు మంచిగా భోజనం పెడుతున్నారా, ఎలా ఉంటుంది, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, అని తయారు చేసిన వంటలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నిరుపేదల అభివృద్ధి చెందాలని ఉద్దేశంతోటి,ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడు తున్నారని, ప్రతి నిరుపేద అభివృద్ధి చెందేది కాంగ్రెస్ పార్టీతోనే అవుతుందని, ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని, అభివృద్ధిలో ముందుండాలని తెలిపారు. ఆయన వెంట మునిసిపల్ చైర్పర్సన్ మహమ్మద్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, పట్టణ కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు,జొన్నలగడ్డ శ్రీనివాసరావు,విరివాడ అపర్ణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యవసాయ యాంత్రికరణ పథకం సద్వినియోగం చేసుకోండి

- డాక్టర్ మట్టా





**సత్తుపల్లి మార్చి16(ప్రజా జ్యోతి )**వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులకు అందించే వ్యవసాయ పనిముట్లను సద్వినియోగం చేసుకోవాలని,రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులకు తైవాన్ పంపులు, షవర్ విడర్స్,బ్రష్ కట్టర్,స్ట్రో బేలర్స్ ,రోటావేటర్ పనిముట్లను సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీ వ్యవసాయ పనిముట్లను, రైతులు సద్వినియం చేసుకొని కూలీలు కొరత సమయం ఆదా అయ్యేవిధంగా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత,కాంగ్రెస్ నాయకులు,ఐదు మండలాల రైతులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఈద్ ఖతోపా పంపిణీ



**చింతకాని మర్చి 16:ప్రజా జ్యోతి** రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కానుకగా ముస్లిం సోదర సోదరీ మణులకు అందిస్తున్న ఈద్ ముబారక్ ఈద్ ఖతోపాలను మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదర సోదరీమణుల సంక్షేమం కోసం పలు అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఈద్ ఖతోపా అందించడం ద్వారా ప్రభుత్వం వారి పట్ల ఉన్న గౌరవాన్ని మరియు ప్రేమను తెలియజేస్తోందని అన్నారు.అలాగే అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ముస్లిం మైనారిటీల అభివృద్ధి కోసం పలు పథకాలు అమలు చేస్తూ వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. రంజాన్ మాసం శాంతి, సౌభ్రాతృత్వం, సహనం వంటి మంచి విలువలను సమాజానికి అందిస్తుందని, అందరూ సోదరభావంతో కలసి జీవించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు ఏకవీర , జగదీష్ , ఆత్మ జిల్లా కమిటీ మెంబర్ కొప్పుల గోవిందరావు , మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బందెల నాగర్జున , కాసిం , చింతకాని గ్రామపంచాయతీ సర్పంచ్ కిలారు మనోహర్ , వందనం సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు ,పాషా, షేక్ సైదులు పాల్గున్నరు .

## చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా వైద్య శిబిరం సందర్శించిన సబ్ కలెక్టర్

**కల్లూరు మార్చి 16 ప్రజా జ్యోతి**ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలోని చెన్నూరు గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెసి)లో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ సందర్శించారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, అందుబాటులో ఉంచిన వైద్య సేవలు, ఔషధాలు మరియు ఇతర ఏర్పాట్లపై వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై సమాచారం తెలుసుకుని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి ఇస్రాత్ తంబ్ సంమ్, డాక్టర్ సాకేత్, హెచ్ ఈ ఓ పి.రాధాకృష్ణ, సిబ్బంది, గ్రామ సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ నల్లజాల కిషోర్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు నల్లజాల మంగపతి రావుల వెంకటేశ్వరరావు, గ్రామ సెక్రెటరీ ఉపేందర్, సిబ్బంది, అధిక సంఖ్యలో ప్రజలు ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులు అనునిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కరించాలి

- తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ దీప్తి



**మధిర ప్రజా జ్యోతి** జనం మన్ననలు పొందగలిగిన వారే నిజమైన నాయకులు అని,ప్రజా ప్రతినిధులు అనునిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ చీపురుపల్లి దీప్తి అన్నారు.సోమవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు బంజారా కాలనీ శాఖ డిపాజిట్ల సేకరణలో భాగంగా ఇల్లందులపాడు వెళ్లిన బ్యాంక్ మేనేజర్ దీప్తి ఇటీవల మధిర మున్సిపాలిటీకి చైర్మన్గా నియమితులైన సామినేని సుజాత రామనాధాన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ సుజాతని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.లాగే సామినేని సుజాత గెలుపులో కీలక భూమిక పోషించిన కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరావు అని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మేనేజర్ దీప్తి మాట్లాడుతూ,మధిర మున్సిపాలిటీకి మెరుగైన సేవలు అందించాలని చైర్మన్ సామినేని సుజాత రామనాథం ని కోరారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత బ్యాంకు మేనేజర్,బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం గ్రామంలో సిసి రోడ్డుకు శంకుస్థాపన



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన సిసి రోడ్డుకు ఈరోజు గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపన చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారు నరసింహారావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి , మండల పార్టీ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి , ఎర్రుపాలెం మండలం క్రమిస్ట్ అండ్ డ్రగ్గిస్టు, మండల అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి రాజుపాలెం మాజీ సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గూడేటి బాబు, నాగిరెడ్డి మైనార్టీ సెల్ అధ్యక్షులు జాన్ బాషా కాంగ్రెస్ నాయకులు,మేకల రమేష్, పాలకవర్గ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు పదవులు తమ వద్దకే వస్తాయి - రాజ్యసభ ఎంపీ రేణుక చౌదరి

(మొదటి పేజీ తరువాయి...)

అధికారంలో లేనప్పటికీ, ప్రతిపక్ష పార్టీల ఇబ్బందులు ఎదుర్కొంటూ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పని చేశారని అన్నారు. ప్రత్యర్థుల నుండి ప్రలోభాలు వచ్చినప్పటికీ తాత్కాలి ప్రయోజనాలకు ఆశపడకుండా, పార్టీ సిద్ధాంతం కోసం పనిచేసిన నాయకులని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ గా కట్ల సంతోష్ కి పదవి దక్కటం చాలా సంతోషం అన్నారు. ఉత్సాహంతో నిజాయితీగా పనిచేసే యువకుడికి అవకాశం వచ్చినందుకు సంతోష్ ని అభినందించారు. మోడ్రన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు. తనతో పాటు ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్, సహకారాలతో అన్ని విధాల మున్సిపాలిటీని తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ టి పి సి సి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు ఖమ్మం నగర అధ్యక్షులుతో పాటు కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండో అమెరికన్ ఒప్పందానికి వ్యతిరేకంగా ఢిల్లీ పార్లమెంటు వీధుల్లో కదం తొక్కిన ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు

- ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి




**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** భారతదేశంలోని రైతుల కడుపు కొట్టే విధంగా కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికాతో కుదుర్చుకున్న చీకటి ఒప్పందాలకు వ్యతిరేకంగా ఈరోజు అఖిలభారత యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన పార్లమెంటు ముట్టడి కార్యక్రమానికి ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా కదం తొక్కారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గతంలో కూడా భారతదేశంలో రైతులకు వ్యతిరేకంగా పార్లమెంటులో మూడు చట్టాలు తీసుకువస్తే వాటిని వెనక్కు తీసుకునే వరకు యువజన కాంగ్రెస్ పెద్ద ఎత్తున పోరాటాలు చేసిందని అదేవిధంగా ప్రస్తుతం అమెరికాపై భారత్ ప్రభుత్వం దిగుమతి సుంకాలను ఎత్తివేసి భారత దేశంలో రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లేకుండా చేసిందని ఈ ఒప్పందం రద్దయ్యే వరకు ఎటువంటి పోరాటాల కైనా, త్యాగాలకైనా సిద్ధంగా ఉంటామని, రాబోవు రోజుల్లో ప్రభుత్వం తీవ్రమైన ఆందోళనలు ఎదుర్కోవలసి వస్తుందని సాయికుమార్ హెచ్చరించారు ఈ కార్యక్రమం లో జిల్లా వైస్ ప్రెసిడెంట్ బెజ్జం బాల గంగాధర్, డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ బెల్లంకొండ శరత్, సత్తుపల్లి, పాలేరు, వైరా అసెంబ్లీ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, గరిడేపల్లి కిషోర్, బానోత్ కిరణ్ కుమార్, ఐవైసీ డిస్ట్రిక్ట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బెల్లం సాయితేజ, మధిర, పాలేరు, ఖమ్మం అసెంబ్లీ ఉప-అధ్యక్షులు జంగం రాజేష్, అంబటి ఈశ్వర్, చల్లగొండ్ల సాయితేజ, ఖమ్మం మాజీ అసెంబ్లీ అధ్యక్షులు కొండూరి హృదయ్ కిరణ్, కొనిజర్ల మండల అధ్యక్షులు రెడ్డిబోయినా ముత్తారావు మరియు యడ్లపల్లి తరుణ్ తదితర నాయకులు పాల్గొన్నారు

# మంత్రి తుమ్మలతో కొత్తగూడెం జిల్లా కలెక్టర్ భేటీ

- కలెక్టర్ కు మంత్రి తుమ్మలకీలక ఆదేశాలు
- నవమికి భద్రాచలంకు సీఎం రేవంత్ రాక
- సీఎం చేతుల మీదుగా భద్రాద్రి ఆలయ పనులకు శంకుస్థాపన
- భక్తుల సేవలో ప్రభుత్వం నినాదంతో సేవలు
- ఉగాది నాటికి కొత్తగూడెం- భద్రాద్రి ఆధునీకరణ పనులు పూర్తి చేయాలి
- భారీ ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశం
- 50,000 ఎకరాలు సాగులోకి తీసుకురావాలి
- పాండురంగాపురం మల్కానగిరి రైల్వే లైన్ మంజూరు
- ఫస్ట్ పేజీలో సారపాక వరకు భూ సేకరణ పూర్తి చేయాలి
- రైల్వే లైన్ తో భద్రాద్రి పర్యాటకం, బిపిఎల్ వాటర్ ప్లాంట్లకు ప్రయోజనం
- భద్రాచలం జిల్లాలో ఎయిర్పోర్ట్ కు అనుకూల భూమి గుర్తించండి
- కొత్తగూడెం భువనగిరి రహదారిలో భద్రాద్రి పెండింగ్ పనులు పూర్తి చేయాలి
- ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వ సబ్సిడీ



- రైతులకు అవగాహన కల్పించాలి
- భద్రాద్రి అభివృద్ధిపై మంత్రి తుమ్మల

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు తోభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ భేటీ అయ్యారు. భద్రాద్రి జిల్లా సమగ్ర అభివృద్ధికి మంత్రి తుమ్మల కీలక దిశానిర్దేశం చేశారు. మంత్రితో జిల్లా కలెక్టర్ భేటీలో పలు కీలక భద్రాద్రి రామాలయ అభివృద్ధి పనుల పునర్నిర్మాణం, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, సాగునీటి పనులు, భూసేకరణ, రైల్వే లైన్ పనులు, పర్యాటక అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా శ్రీరామనవమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.నవమి సందర్భంగా సీఎం రేవంత్ రాక శ్రీరామనవమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటనకు రానున్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. భద్రతా ఏర్పాట్లు, రవాణా, భక్తులకు సౌకర్యాలు, వసతి తదితర అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా ముందస్తుగా ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తుల సేవలో ప్రభుత్వం అనే నినాదంతో ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. సకల సౌకర్యాలతో కళ్యాణం వీక్షించేలా ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.తొలి విడతలో రూ.100 కోట్లతో భద్రాద్రి ఆలయ పనులకు శంకుస్థాపన భద్రాచలం ఆలయ అభివృద్ధిలో భాగంగా 300 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని తొలి విడతలో సుమారు రూ.100 కోట్ల వ్యయంతో చేపట్టనున్న భద్రాద్రి ప్రాకారం నిర్మాణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి సూచించారు.ముఖ్యమంత్రి జిల్లాకు రానున్న నేపథ్యంలో కొత్తగూడెం నుంచి భద్రాచలం వరకు డివైడర్లు ,సెంటర్ లైటింగ్, పూల మొక్కలు సుందరీకరణ పనులు ఉగాది నాటికి పూర్తి చేసేలా ముమ్మరంగా చేపట్టాలన్నారు.సీతారామ డిస్ట్రిబ్యూటరీ భూసేకరణ త్వరితగతిన పూర్తి జిల్లాలో సాగునీటి విస్తరణకు కీలకమైన సీతారామ డిస్ట్రిబ్యూటరీ పనులకు అవసరమైన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. భూసేకరణ పూర్తయితే ప్రాజెక్టు పనులు వేగవంతమై రైతులకు త్వరగా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.ఈ ప్రాజెక్టులో యాతాలకుంట టన్నెల్లో మిగిలిన సుమారు 100 మీటర్ల పనులను త్వరగా పూర్తి చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే సుమారు 50 వేల ఎకరాల భూమి సాగులోకి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.పాండురంగాపురంమల్కాన్ గిరి రైల్వే లైన్‌కు ప్రాధాన్యం భద్రాద్రి అభివృద్ధికి కీలకమైన పాండురంగాపురం –మల్కానగిరి రైల్వే లైన్‌కు అనుమతి లభించిందని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా మొదటి దశలో సారపాక వరకు భూ సేకరణ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.పర్యాటకాభివృద్ధికి రైల్వే లైన్ కీలకం ఈ రైల్వే లైన్ పూర్తయితే దక్షణ అయోధ్యగా ఉన్న భద్రాద్రి ప్రాంతంలో సాంస్కృతిక శోభ వెల్లి విరుస్తుందని, పర్యాటక రంగానికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం లభిస్తుందని మంత్రి తెలిపారు.అలాగే జిల్లాలో కీలకంగా ఉన్న బిపిఎల్ , హెవీ వాటర్ ప్లాంట్ల, కు కూడా రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్లో ఉన్న భూసేకరణ త్వరితగతిని పూర్తిచేసేలా చూడాలన్నారు.భద్రాచలం జిల్లాలో ఎయిర్‌పోర్ట్‌కు అనుకూల భూమి గుర్తింపు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు చోట్ల విమానాశ్రయాలు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని అక్కడ ఏర్పోర్ట్ అథారిటీ ఆప్రాంతాలను తిరస్కరించిందని,భద్రాచలం,కొత్తగూడెం, మధ్య ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అనుకూలమైన భూమిని గుర్తించాలని మంత్రి కలెక్టర్‌ను ఆదేశించారు. దీనిపై సంబంధిత శాఖలు సమగ్ర అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని సూచించారు. కొత్త గూడెం– భువ న గిరి రహదారిలో పెండింగ్ పనులు పూర్తి కొత్తగూడెం–భువనగిరి రహదారి పరిధిలో భద్రాద్రి జిల్లాలో ఉన్న పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ రహదారి అభివృద్ధి వల్ల రవాణా సౌకర్యాలు మెరుగుపడి వ్యాపార కార్యకలాపాలు పెరుగుతాయని తెలిపారు.ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఆయిల్ పామ్ సాగుకు అందిస్తున్న సబ్సిడీలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని మంత్రి తుమ్మల సూచించారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులకు అధిక ఆదాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.జిల్లా అభివృద్ధికి సంబంధించిన ఈ కీలక ప్రాజెక్టుల అమలుపై అధికారులతో నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు.

## స్త్రీల సాధికారతకు స్వయం ఉపాధి మార్గం

(మొదటి పేజీ తరువాయి...)



పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. స్వయం ఉపాధి ద్వారా మహిళలు తమ జీవితాలను మరింత స్థిరంగా మార్చుకునే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.ఖమ్మం జిల్లాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనలతో నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు అందించి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఆలోచన ఉందని యుగంధర్ తెలిపారు. ఈ తరహా కార్యక్రమాలను సిడిఏ సంస్థ ముందుగా చేపట్టడం అభినందనీయమని నిర్వాహకులు సిడిఏ కార్యదర్శి రెవరెండ్ ఏనుష్ కుమార్ ను అభినందించారు. సమాజ సేవా కార్యక్రమాలు చేపడుతున్న సంస్థలకు తమ వంతు సహకారం అందించడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం ఎటువంటి సహాయం కావాలన్నా తమవంతు సహకారం తప్పకుండా అందిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. స్వయం ఉపాధి శిక్షణ పొందిన మహిళలు కుట్టు మిషన్ల సహాయంతో ఆర్థికంగా ఎదిగి తమ కుటుంబాలకు ఆదారం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో మరింత విస్తరించాలని సూచించారు. శిక్షణ పొందిన మహిళలు, లబ్దిదారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిఏ కార్యదర్శి ఎనోష్ కుమార్, క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు తుంపాల కృష్ణమోహన్, టీఎన్జీవో గెజిటెడ్ ఖమ్మం టౌన్ అధ్యక్షులు ఇంజం కృష్ణార్జునరావు, కర్లకుంట దావీదు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.